
## అత్యాధునిక హంగులతో

# దివిటిపల్లి రైల్వేస్టేషన్



**మహబూబ్‌నగర్, నవభూమి :** ప్రధానమంత్రి నరేంద్రమోదీ తెలంగాణ అభివృద్ధి కోసం గతంలో ఎన్నడూలేని విధంగా నిధులు కేటాయిస్తున్నారని కేంద్ర రైల్వే, ఐటీశాఖ మంత్రి అశ్విన్‌వైష్ణవ్ అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో పదేళ్ల క్రితం రైల్వేకు కేటాయించిన నిధులకన్నా ప్రస్తుతం ఒక్క తెలంగాణకే ఆరురెట్ల నిధులు రూ.5337 కోట్లు బడ్జెట్‌లో కేటాయించారని గుర్తు చేశారు. దివిటిపల్లి రైల్వేస్టేషన్‌ను అత్యాధునిక హంగులతో నిర్మిస్తామని చెప్పారు. అందుకోసం స్థానికులతో కలిసి మంచి డిజైన్ తయారు చేయాలని కలెక్టర్‌కు సూచించారు. దివిటిపల్లి ఐటీ కారిడార్‌లోని అమర్‌రాజా పరిశ్రమలో రూ.3,225 కోట్ల నిధులతో చేపడుతున్న అమర్‌రాజా గిగా ఫ్యాక్టరీ 1 నిర్మాణ పనులకు రాష్ట్ర ఐటీశాఖ మంత్రి శ్రీధర్‌బాబు, ఎంపీ డీకే అరుణ, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి, టీజీఐఐటీ సంస్థ చైర్మన్ నిర్మలాజగ్గారెడ్డితో కలిసి శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పర్రిర?శమలో తిరిగి, అక్కడ చేపడుతున్న పనులను పరిశీలించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో నమస్తే బాగున్నారా అంటూ తెలుగులో ప్రసంగం ప్రారంభించారు. పుష్ప సినిమా డైలాగ్ తగ్గేదేలేను గుర్తుచేస్తూ దివిటిపల్లి అభివృద్ధి ఆగదని, నిరంతర అభివృద్ధి జరుగుతుందని చెప్పారు. పాలమూరు కలెక్టర్ విజయేందిరబోయి, ఎస్పీ జానకిలతో పాటు ఎంపీ డీకే అరుణలను వేదికపైకి పిలిచిన ఆయన వారిని చూయిస్తూ మహిళాదినోత్సవం అంతా ఇక్కడే ఉందన్నారు. మహిళలకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలో ప్రజాపాలనపై విశ్వాసంతో పెట్టుబడులు పెట్టేందుకు ఎన్నో పరిశ్రమలు ముందుకు వస్తున్నాయన్నారు. పెట్టుబడులు పెట్టేవారికి తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా అండగా ఉంటుందన్నారు. ప్రస్తుతం ఇక్కడ 400 మందికి పైగా స్థానిక మహిళలు ఉద్యోగాలు చేస్తుండటం అభినందనీయమన్నారు. తెలంగాణ ఎలక్ట్రిక్ వెహికిల్ అండ్ ఎనర్జీ స్టోరేజ్ పాలసి, క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీని మా ప్రభుత్వం తెచ్చిందన్నారు. అమర్‌రాజా గ్రూప్ ఆఫ్ కంపెనీస్ చైర్మన్ గల్లాజయదేవ్ మాట్లాడుతూ అమర్‌రాజా పరిశ్రమ ద్వారా ప్రత్యక్షంగా 4,500 మందికి ఉద్యోగాలు లభిస్తాయన్నారు. రూ.1,900 కోట్లతో నిర్మించనున్న అమర్‌రాజా గిగా ఫ్యాక్టరీ 1 పనులకు శంకుస్థాపన చేశామని, అల్ట్‌మిన్ ప్రైవేట్ లిమిటెడ్ లిథియం ఫెర్రో ఫాస్పేట్ టెక్నాలజీ ఆధారంగా బ్యాటరీలను తయారు చేయనున్నారని తెలిపారు. లోహమ్ మెటీరియల్స్ ప్రైవేట్ లిమిటెడ్‌ను 20 ఎకరాల విస్తీర్ణంలో రూ.502 కోట్ల వ్యయంతో, సెల్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ క్యాన్స్, క్యాప్స్ తయారీ సంస్థను 6 ఎకరాల్లో రూ.23 కోట్లతో చేపడుతున్నారన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ సెక్రెటరీ జయేశ్ రంజన్, తెలంగాణ ఐఐసీవీసీ అండ్ ఎండీ విష్ణువర్ధన్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ విజయేందిరబోయి, ఎస్పీ జానకి, ముడా చైర్మన్ లక్ష్మణ్‌యాదవ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, నాయకులు సిరాజ్‌ఖాద్రి, జహీరాబీ పాల్గొన్నారు.




# నవభూమి పాలమూరు
అనుబంధం
10 మార్చి ,2025 సోమవారం పేజీలు:3
www.epaper.navabhoomi.in


## దేశం గర్వించేలా మహిళా


# సంక్షేమ పథకాలు



**భూత్పూర్, నవభూమి :** దేశం గర్వించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుకు కట్టుబడి ఉందని ఎమ్మెల్యే జీ మధుసూధన్‌రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం భూత్పూర్ మునిసిపాలిటీ కేంద్రంలోని కేవీఎన్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన మహిళా సంఘాల ప్రత్యేక సమావేశానికి ఎమ్మెల్యే సతీ సమేతంగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భార్య కవితతో కలిసి మహిళలను ఘనంగా సన్మానించారు. ప్రభుత్వం నుంచి మంజూరైన ఇందిరా మహిళా శక్తి పథకం నిధులు రూ.15 లక్షల చెక్కును సంఘాలకు అందించారు. అనంతరం మాట్లాడుతూ మహిళలకు ఇందిరా క్యాంటీన్, పెట్రోల్ బంకు, గ్రామీణ ప్రాంతాల మహిళలకు పౌల్ట్రీ, పాడి పరిశ్రమలకు వినూత్న పథకాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించడం జరిగిందన్నారు. కార్పొరేట్లకే పరిమితమైన సోలార్ విద్యుత్ ప్లాంట్లను మహిళా సంఘాలకు అప్పజెప్పడం జరిగిందన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ విజయలక్ష్మి, మునిసిపల్ కమిషనర్ నూరుల్ నజీబ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, పట్టణ అధ్యక్షుడు నవీన్ గౌడ్, ఎంఈవో ఉషారాణి, ఎంపీటీసీ మాజీ సభ్యురాలు పద్మ, చెన్నమ్మ పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా

## శ్రీరంగనాయక స్వామి బ్రహ్మోత్సవాలు



2

## కాల్వ పక్కనే ఉంది..

## పదకొండు ఎకరాలు ఎండింది



3

# సిపిఐ జిల్లా కార్యదర్శి విజయ రాములు కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన అఖిలపక్షం



**వనపర్తి మార్చి 09(నవభూమి ప్రతినిధి):** సిపిఐ జిల్లా కార్యదర్శి, అఖిలపక్ష ఐక్యవేదిక గౌరవ సలహాదారులు విజయరాములు జన్మదినాన్ని పురస్కరించుకొని అమరచింత లో ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతూ ఘనంగా సత్కరించడం జరిగింది. సిపిఐ జిల్లా కార్యదర్శి అయినప్పటినుండి పలు పోరాటాలు, పలు ఉద్యమాలు చేస్తూ ప్రజలకు మంచి జరగాలని మాకు సలహాలు ఇస్తూ, మమ్మల్ని సన్మార్గంలో నడిపిస్తున్న వారికి ప్రజల తరఫున, అఖిలపక్ష ఐక్యవేదిక తరపున నిండు నూరేళ్లు జీవించాలని, ప్రజల కోసం ఇంకా పనిచేయాలని కోరుకుంటూ, ప్రత్యేక అభినందనలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు సతీష్ యాదవ్, సిపిఐ పట్టణ కార్యదర్శి రమేష్, కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర్లు, జిల్లా బీసీ సంఘం నాయకులు గౌని కాడి యాదయ్య. శ్యామల సురేష్, స్టాలిన్, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# మంచినీటి పైపులైన్ పనులు ప్రారంభం



**వనపర్తి మార్చి 09(నవభూమి ప్రతినిధి):** వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సహకారంతో పెబ్బేరు మండల పరిధిలోని కంచిరావుపల్లి గ్రామంలో మంచినీటి కష్టాలు తీర్చడానికి పైపులైన్ పనులను ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బస్టాండ్ నుంచి జమ్ములమ్మ కాలనీ వద్ద నూతనంగా నిర్మించిన కొత్త ఇళ్లకు పైపులైన్,అలాగే గ్రామ పంచాయితీ దగ్గర నుంచి బండమీది ఇళ్లకు కొత్త పైపులైన్ చేసి తాగునీరు అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గంధం రాముడు,పుల్లూరు జైపాల్ రెడ్డి,శ్యామ్ సుందర్ గౌడ్,భాస్కర్ రెడ్డి,గంధం నాగరాజు, పెద్దమన్నెం,వెంకటేష్,రాజేష్,సాయిప్రసాద్,వంశీ తదితరులు పాల్గొన్నారు.


# ఏ పార్టీలో ఉన్నారో ఎమ్మెల్యే స్పష్టం చేయాలి

**గద్వాల నవభూమి :** గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి తాను ఏ పార్టీలో ఉన్నాడో స్పష్టత లేకుండా పదవిలో కొనసాగడం అనైతికమని నడిగడ్డ హక్కుల పో రాట సమితి జిల్లా చైర్మన్ రంజిత్‌కుమార్ విమ ర్శించారు. శనివారం పట్టణంలోని సమితి కార్యా లయంలో జిల్లా కన్వీనర్ బుచ్చిబాబుతో కలిసి విలేకరులతో మాట్లాడారు. అంతర్జాతీయ మ హిళా దినోత్సవం పేరుతో ఎమ్మెల్యే సతీమణి ఒకరోజు ముందుగా నిర్వహించిన కార్యక్రమం లో రాష్ట్ర మంత్రి పాల్గొనడం ద్వారా గద్వాల ప్రజల్లో గందరగోళం నెలకొందన్నారు. ఒకవైపు తాను కాంగ్రెస్ పార్టీలో చేరలేదని, తన అను మతి లేకుండా ఫ్లెక్సీల్లో ఫొటో వాడుకున్నా రంటూ ఎమ్మెల్యే పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయం వెలుగుచూసిన మూడు రోజులకే ఎ మ్మెల్యే సతీమణి, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రుల ఫొటోలతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి తమ ఇంటి వద్దే మహిళా దినోత్సవం జరపడం ఆశ్చర్యకరమన్నారు. ఇదే కార్యక్రమంలో పాల్గొ న్న మంత్రి జూపల్లి కృష్ణారావు ఎమ్మెల్యే ఫిర్యా దును సమర్థించినట్లా? లేక ఎమ్మెల్యే బీఆర్ ఎస్ పార్టీకి చెందిన వాడైనా తమకేమీ అభ్యం తరం లేదని సందేశమిచ్చినట్లు ప్రజలకు వివ రించాలన్నారు. ఎమ్మెల్యే పార్టీ మార్పు వ్యవ హారం ఒకవైపు కోర్టులో కేసు నడుస్తుండగా దాని నుంచి తప్పించుకునే ప్రయత్నం ప్రజలు గమనిస్తున్నారన్నారు.

## అంగరంగ వైభవంగా

# శ్రీరంగనాయక స్వామి బ్రహ్మోత్సవాలు

- ప్రజలను కనువిందు చేసి అందరినీ ఆకట్టుకునే ఆలయం అపురూప శిల్పాలు
- ప్రసిద్ధ చెందన శ్రీరంగనాయక స్వామి ఆలయం
- అపూరూప నిలయం శ్రీ రంగనాయక ఆలయం





**వనపర్తి మార్చి 09(నవభూమి ప్రతినిధి):**ప్రతి సంవత్సరం అంగరంగ వైభవంగా జరిగే శ్రీ రంగనాయక స్వామి బ్రహ్మోత్సవాలు ఈ నెల 6నుంచి 15 వరకు స్వామి వారికి సవాహ్నక బ్రహ్మోత్సవాలు జరుగును. ఈ నెల 13వ తేదీ ఉదయం 10 గంటలకు రథోత్సవం,15 న చక్రస్నానం శ్రీ పుష్పయాగం జరుగును.మార్చి 13 వ తేదీ నుంచి 30వ తేదీ వరకు జాతర మహోత్సవాలు జరుగుతాయని తెలిపారు. శ్రీరంగాపురం మండల కేంద్రంలో ప్రారంభం కానున్నాయి.ఉగాది పండుగకు 15 రోజుల ముందు వచ్చే ఈ బ్రహ్మోత్సవాలకు ఉమ్మడి జిల్లాల నుంచే కాక ఉమ్మడి రాష్ట్రాల నుంచి వేల సంఖ్యలో భక్తులు హాజరై ఉత్సవాలలో పాల్గొనడం ఆనవాయితీ. మార్చి 6 తేదీ నుంచి నుంచి మార్చి 15వ తేదీ వరకు ఈ జాతర అంగరంగ వైభవంగా జరుగుతుంది. భారతీయ సంస్కృతిని అణువణువునా పుణికి పుచ్చుకున్న అపురూప శిల్ప నిలయం శ్రీ రంగనాయక ఆలయంగా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో సుప్రసిద్ధమైనది. శ్రీ రంగాపురం గ్రామంలో అతిపెద్ద సుందర జలాయమైన రంగ సముద్రం ఒడ్డున శ్రీ రంగనాయక స్వామి దేవాలయం ఉంది. రంగసముద్రం జలాశయం పై వచ్చే చల్లని గాలులు దేవాలయంలో ప్రక్కల పరవళ్ళు కనుచూపు మేర కనిపించే పిచ్చిక బైళ్ళు సందర్శకులకు ఆహ్లాదం కలిగిస్తుంటాయి. శ్రీ రంగ సముద్రం ఒడ్డున పది ఎకరాల ఆవరణలో ఉన్న శ్రీ రంగనాయక స్వామి దేవాలయం భక్తులకు చిర పరిచితమే. దేవాలయంపై చెక్కిన శిల్పాలు యాత్రికులను మంత్ర ముగ్ధులను చేశాయి.భారతీయ కళావైభవానికి ప్రతీకగా శ్రీ రంగ స్వామి దేవాలయాన్ని ఈ ప్రాంత ప్రజలు చెబుతుంటారు. పూర్వీకుల కళాభిరుచికి శిల్పకళా. వైపుణ్యానికి ఈ ఆలయంలో మలిచిన రాతి స్తంభాలు, ప్రతిబింబాలు వాటిపై చెక్కిన లతలు, ఏనుగులు, సింహాలు లాంటి బొమ్మలకు ఆనాటి శిల్పావార్యులు జీవనం పోశారన్నట్లు కళాకాంతులతో ప్రేక్షకులను ఆకర్షిస్తున్నాయి. ఉత్తర శ్రీరంగం పేరుగాంచిన శ్రీ రంగ ఆలయం క్రీ.శ.1656- 78 ప్రాంతాల్లో నిర్మించినట్లు చరిత్ర చెబుతుంది. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా పార్లమెంట్ మాజీ సభ్యులు రాజా రామేశ్వర రావు వంశీయులు ఈ దేవాలయాన్ని నిర్మించారని శాసనాల్లో పేర్కొన్నారు. సూగూరు సంస్థానాధీశులు, తమ ఇష్టదైవమైన శ్రీ రంగనాయక దేవాలయం ఆలయ పాలన చూపేవారని చరిత్రక ఆధారాలను బట్టి తెలుస్తోంది. అనంతరం వెంకటరెడ్డి 50 సంవత్సరాల పాటు శ్రమించి ఆలయం అభివృద్ధికి దోహదం చేశారు. రంగనాయకస్వామి ఆలయంతోపాటు అలివేలు మంగమ్మ ఆలయాన్ని కూడా ఇక్కడ నిర్మించారు.రత్న పుష్కరిణి గరుడాద్రి, హెూమ శాల, వాహనాల శాల, పాకశాల రామానుజ కుబీర అభ్యనం మంటపం నౌక త్ గుడి దసరా మండపం స్వామివారి తోటను అందంగా నిర్మించారు. యాత్రికులకు కనువిందుచేసే వీటిని ఎంత సేపు చూసినా తనివి తీరదు. దేవాలయం అరుగు భాగాన్ని పైకి చూస్తే కనిపించే రమణీయ దృశ్యాలు సందర్శకుల మనుషుల్ని దోచుకుంటాయి. శ్రీరంగం ఆలయంలో అందరిని ఆకర్షించేది అపురూపమైన శిల్పకళ 5 అంతస్తులతో నిర్మించిన పెద్ద గాలి గోపురంలో మొదటి అంతస్తులో సీతారామ లక్ష్మణ భారత హనుమా పట్టాభిషేక శిల్పాలు ఉన్నాయి.గోపురానికి వెలుపల నాలుగు వైపుల ఐదు అంతస్తుల వరకు శృంగార భీకర రౌద్ర భయానక హాస్య భక్తి భావ సన్నివేశాలతో కూడిన గుచ్చుతో తయారు చేసిన శిల్పాలు ఇప్పటికీ చెక్కు చెదరకుండా ఉన్నాయి. క్రింది భాగాన ఒక వైపు శాసనం మరోవైపు ఆలయ నిర్మాణం అసువులు బాసిన వారి శిల్పాలు ఉన్నాయి. గర్భగుడి ముందున్న మండపం చూపరులను ఇట్టే ఆకట్టుకుంటుంది. వెండితో 5 అడుగుల ఎత్తులో చేసిన గజ, గరుడ, హనుమ, శేష,అశ్వ వాహనాలు ఉన్నాయి. ఈ వాహనాలపై శ్రీరంగనాయక స్వామిని కూర్చోబెట్టి ఊరేగిస్తారు. ప్రతి సంవత్సరం అశ్వ యుజ ఈ మాసంలో నవరాత్రి ఉత్సవాలు ధనుర్మాసోత్సవాలు ముక్కోటి ఏకాదశి అధ్యయనోత్సవం ఫాల్గుణ మాసంలో శుద్ధ పౌర్ణమి కలుపుకుని 15 రోజులు బ్రహ్మోత్సవాలు జరుగుతాయి.





ఆలయానికి దగ్గర్లోనే ఒక కోనేరు నిర్మించారు. కోనేరు లోతు ఎంత ఉందని చెప్పడం కష్టం. దాదాపు ఒక స్థలాన్ని ఆక్రమించుకుని ఉంటే ఈ కోనేరు చుట్టూ పెద్ద పెద్ద రాళ్లతో అందంగా కట్టారు. ఈ కోనేరులో నీరు ఏడాది పొడవునా ఉంటుంది. యాత్రికులకు ఈ కోనేరు ఎంతో చూడముచ్చటగా ఉంటుంది. శ్రీరంగాపూర్ గ్రామస్తులకు మంచినీరు దొరకనప్పుడు కోనేరు నీటిని వాడుకుంటారు. శ్రీ వెంకటేశ్వర స్వామి అవతారాల్లో ఒక అవతారం శ్రీ రంగనాయక స్వామి అవతారం అని భక్తులు విశ్వసిస్తారు.గర్భగుడిలోని శ్రీ రంగనాయక స్వామి విగ్రహం తలక్రింద ధనరాశులు కొలిచే పోల పెట్టుకొని పవళించిన ఆకారంలో ఉంది. దీని వెనుక ఒక కథ ప్రచారంలో ఉంది శ్రీ వెంకటేశ్వర స్వామి తన వివాహం కోసం దగ్గరన అప్పు తీసుకున్నాడని అప్పు తీర్చడానికి రంగనాయకస్వామి ఆకారంలో ఉన్న వెంకటేశ్వర స్వామి కుబేరునికి ధనరాసులు కొలిచి కొలిచి అలసిపోయి సోల తలక్రింద పెట్టుకొని పవళించడని భక్తుల నమ్మకం. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోనే ప్రసిద్ధి చెందిన ఈ రంగనాయక స్వామి దేవాలయం బ్రహ్మోత్సవాలకు రాయలసీమ, తెలంగాణ ప్రాంతాల నుంచే కాక ఇతర రాష్ట్రాల నుంచి కూడా అధిక సంఖ్యలో ఈ ఆలయానికి వస్తారు.వనపర్తి జిల్లా పెబ్బేరు మండల కేంద్రం నుండి శ్రీరంగాపురం మండల కేంద్రంలో ఉన్న ఆలయానికి 12 కిలో మీటర్ల దూరంలో ఉన్నది.నాటి కొరివిపాడు నేటి శ్రీరంగాపూర్ మొదట్లో శ్రీరంగాపూర్ గ్రామం కొరివిపాడు అని పేరు ఉండేది. అయితే కాల క్రమేణ శ్రీ రంగనాయక ఆలయం నిర్మించడంతో శ్రీరంగాపూర్ గా మారింది. 443 సంవత్సరాల క్రితం కొరివిపాడు అని పెద్దలు పిలిచేవారు. శ్రీరంగాపూర్ రంగనాయకుని గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే. ఎందరో రాజకీయ నాయకులు మరెందరో ప్రభుత్వ అధికారులు, ప్రజలు ఆలయాన్ని సందర్శించేవారు. శ్రీ రంగనాయక ఆలయంకు పూర్వవైభవం తేవాలని భక్తులు కోరుతున్నారు. దేవాలయాన్ని అభివృద్ధి పరచి సరైన సౌకర్యం కల్పిస్తే శ్రీ రంగనాయక ఆలయం కూడా ఒక పుణ్యక్షేత్రంగా తయారు అవుతుందని స్థానికులు అంటున్నారు.

# పెద్దమందడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా యం.ఈశ్వర్

### ప్రధాన కార్యదర్శిగా విట్ట చంద్రశేఖర్ రెడ్డి ఏకగ్రీవ ఎన్నిక





**వనపర్తి మార్చి 09(నవభూమి ప్రతినిధి):** పెద్దమందడి మండల కేంద్రంలోని ఆదివారం ప్రెస్‌క్లబ్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా యం. ఈశ్వర్ (వి6 వెలుగు), ప్రధాన కార్యదర్శిగా విట్ట చంద్రశేఖర్ రెడ్డి (నమస్తే తెలంగాణ ), గౌరవ అధ్యక్షులుగా సూరంపల్లి గోపి (ఆంధ్రప్రభ ), గౌరవ సలహాదారు వెంకట్ గౌడ్, శ్రీనివాస్ యాదవ్, ఉపాధ్యక్షులుగా బండి రాజు (ఎలక్ట్రానిక్ మీడియా) ను ఎన్నుకోవడం జరిగింది. అదేవిధంగా కార్యదర్శి శివ కుమార్ చారి , కోశాధికారి ప్రవీణ్ రెడ్డి, సురేందర్ గౌడ్, కార్యవర్గ సభ్యులుగా గోపాల్, వెంకటేష్ గౌడ్, రామ్ నరేష్, బాజ శేఖర్, గద్దమీది రాజు, అశోక్, మన్నెం, కృష్ణ, మహేష్ తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా నూతన కమిటీ మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమం కోసం కృషి చేస్తామని తెలిపారు. అదేవిధంగా ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షులు ఈశ్వర్ మాట్లాడుతూ జర్నలిస్టుల భద్రతలకు భరోసాగా తన సొంత డబ్బులతో జర్నలిస్టులకు ప్రీమియం కట్టిస్తానని హామీ ఇచ్చారు. నూతన కమిటీకి పలువురు అభినందనలు తెలియజేశారు.

## హిందూ ధర్మ పరిరక్షణకు కంకణబద్ధులు కావాలి

**నారాయణపేట, నవభూమి :** హిందూ ధర్మ పరిరక్షణకు కంకణబద్ధులు కావాలని వీహెచ్‌పీ ప్రాంత అధ్యక్షుడు నర్సింహమూర్తి, జగదీశ్వర్లు, జిల్లా అధ్యక్షుడు డాక్టర్ రాంబాబులు పిలుపునిచ్చారు. శనివారం నారా యణపేట శిశుమందిర్ ఉన్నత పాఠశాలలో జిల్లా, పేట పట్టణ పూర్తి స్థాయి కమిటీని ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ గోసంరక్షణ కోసం పాటుపడా లన్నారు. హిందువులపై దాడులకు పాల్పడే సంఘవిద్రోహులను పారదోలాలన్నారు. జిల్లాలో హిందూ జాగృతి హిందూ ధార్మిక కార్యక్రమాల అభ్యున్నతికి పాటుపడాలని పిలుపునిచ్చారు. జిల్లా కమిటీ నూతన అధ్యక్షుడిగా డాక్టర్ రాంబాబు, ప్రధాన కార్యదర్శిగా కన్న శివకుమార్, విభాగ కార్యదర్శిగా నరేందర్, సహాయ కార్యదర్శిగా లక్ష్మీనారాయణ ఉన్నారు. నారాయణ పేట వీహెచ్‌పీ పట్టణ అధ్యక్షుడిగా మురళీ బట్టడ్, ప్రధాన కార్యదర్శిగా కందుదాస్ ప్రవీణ్, బజరంగ్‌దళ్ జిల్లా అధ్యక్షుడిగా వద్ద శ్రావన్, సహాయ ప్రయోజక్‌గా భీమేష్‌తో పాటు మరి కొంత మంది సభ్యులతో కమిటీని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో దుర్గావాణి మాతృమండలి సభ్యులు పవిత్ర, లలిత, భాస్కర్, వందన, వైష్ణవి, వీహెచ్‌పీ, బజరంగ్‌దళ్ కార్యకర్తలు తది తరులున్నారు.



## కాల్వ పక్కనే ఉంది..

# పదకొండు ఎకరాలు ఎండింది





**చివ్వేంల, నవభూమి :** ఆరుగాలం కష్టపడి యాసంగిలో సాగు చేసిన వరి పొలాలకు ఆదాయం సంగతి పక్కన బెట్టి, ఎంతో కొంత చేతికంది కనీసం పెట్టుబడి పైసలు వచ్చినా చాలు అనుకున్నారు రైతన్నలు. కానీ చివరికి పశువుల మేతకు కూడా పనికి రాకుండా ఎండి పోతుందడంతో అన్నదాతలకు దిక్కుతోచని పరిస్థితి. ఇన్నిరోజులుగా ఎస్సారెస్పీ కాల్వకు గోదావరి జలాలు విడుదల చేయకపోవడం, రోజు రోజుకూ ఎండల తీవ్రత అధికమవుతుండడం, ఇప్పటికే చెరువులన్నీ ఎండిపోయి భూగర్భ జలాలు అడుగంటడంతో బోర్లు సైతం ఆగి ఆగి పోస్తుండడంతో రైతన్నలు దిక్కు తోచని స్థితిలో పడ్డారు.సూర్యాపేట జిల్లా చివ్వేంల మండలంలో ఈ యాసంగి సీజన్‌లో మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాలు, తండాల్లో ఎస్సారెస్పీ ఆయకట్టు, దానికి అనుసంధానమైన చెరువుల కింద 24,150 ఎకరాల్లో వరి సాగు చేశారు. అందులో ఇప్పటికే సుమారుగా 1,500 ఎకరాల్లో వరి పూర్తిగా ఎండిపోయింది. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో ఎస్సారెస్పీ ద్వారా నీళ్లు అందించకపోతే మరో నాలుగైదు వేల ఎకరాల్లో వరి చేతికందని పరిస్థితి నెలకొంది. 2018 నుంచి 2023 వరకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సాగు నీళ్లు పుష్కలంగా అందుబాటులో ఉన్నాయి. కాగా ఈ ఏడాది యాసంగి పంటలు పూర్తిగా ఎండిపోయి భారీగా నష్ట పోవాల్సిన పరిస్థితులు తలెత్తాయి. చాలా గ్రామాల్లో ఇప్పటికే పొట్ట దశలో ఉన్న వరి పొలాలు చేతికందకుండా పోయాయి. ఈ ఏడు సాగునీళ్లతో పాటు తాగు నీళ్లకు సైతం తిప్పలు తప్పవని రైతులు గోడు వెళ్లబోస్తున్నారు.కౌలు రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి మండలంలోని వల్లభాపురం ఆవాసం జగన్‌నాయక్ తండా శివారులో గత ఎస్సారెస్పీ కాల్వను ఆనుకుని ఉన్న 11 ఎకరాల భూమిని రైతు బానోతు పాండు కౌలుకు తీసుకుని సాగు చేశాడు. కాల్వ పక్కనే పొలం ఉన్నప్పటికీ చుక్క నీరు అందే పరిస్థితి లేక పొలం ఎండిపోతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశాడు.

ప్రభుత్వం ఇప్పుడు నీళ్లను వదిలింది. ఈ నీళ్లే 20 రోజుల కిందే ఇస్తే తన పొలం బతికి చేతికందేదని తెలిపాడు. ఇప్పుడు వస్తున్న నీళ్లు కాల్వకే తడిఆరే పరిస్థితి లేదన్నాడు. ఇప్పటికే రూ.4 లక్షలు అప్పు అయినట్లు తెలిపాడు. పొలం యజమానికి కౌలు చెల్లించక తప్పదని, సాగుకు తెచ్చిన అప్పులు ఎట్లా కట్టాలో తెలియని దిక్కుతోచన స్థితిలో ఉన్నట్లు ఆవేదన వ్యక్తం చేశాడు. రాష్ట్ర ప్రభుత్వం కౌలు రైతులను ఆదుకుని న్యాయం చేయాలని వేడుకుంటున్నట్లు కోరాడు.

# వివక్షను ఐక్యతతో అధిగమించాలి

**గద్వాల నవభూమి :** పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణి స్తున్న మహిళలు తాము ఎదుర్కొంటున్న వివ క్షను సవాల్‌గా స్వీకరించి అధిగమించేందుకు మరింత పట్టుదలతో కృషి చేయాలని జడ్పీ మాజీ చైర్‌పర్సన్ సరిత పిలుపునిచ్చారు. అంత ర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించు కుని శనివారం జిల్లా యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యం లో పట్టణంలోని మునిసిపల్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మునిసిపల్ మా జీ చైర్మన్ బీఎస్ కేశవ్‌తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం మహిళలతో కలిసి కేక్ క ట్ చేసి శు భాకాంక్షలు తెలిపారు.జిల్లా గ్రంథాలయంలో..అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్క రించుకుని స్థానిక జిల్లా గ్రంథాలయం వద్ద మహిళా పాఠకులతో కలిసి చైర్మన్ నీలి శ్రీనివా సులు కేక్ కట్ చేసి శు భాకాంక్షలు తెలిపారు.బ్రహ్మ కుమారీస్ ఆధ్వర్యంలో..గద్వాల సర్కిల్: మహిళలు అన్ని రంగాలలో స్వయం సాధికారిత దిశగా ముందడుగు వేయాలని జిల్లా పరిషత్ మాజీ చైర్‌పర్సన్ సరిత పే ర్కొన్నారు. కొత్త హౌసింగ్ బోర్డు కాలనీలో ఉన్న ఓంశాంతి పీస్ పార్క్‌లో ప్రజాపిత బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విద్యాలయ ఆధ్వర్యంలో అంత ర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. వే డుకలకు మునిసిపల్ మాజీ ఛైర్మన్ బీఎస్ కేశవ్‌తో కలిసి ముఖ్య అతిథిగా హాజరైన సరిత మాట్లాడారు.అలంపూరు చౌరస్తా: పోరాటాలతోనే మహిళ లకు స్వాతంత్ర్యం వచ్చిందని అఖిల భారత ప్ర జాతంత్రం మహిళా సంఘం (ఐద్వా) జిల్లా కా ర్యదర్శి నర్మద అన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా ఉండవల్లి మండల కేంద్రంలో మ హిళలతో సమావేశమయ్యారు.గద్వాల: మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ తన కుటుంబానికి ఆసరాగా నిలుస్తుందని బీజే పీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు కృష్ణవే ణి అన్నారు. శనివారం పార్టీ జిల్లా కార్యాల యంలో వేడుకలు నిర్వహించారు.మానవపాడు: మండలంలోని పెద్ద ఆము దలపాడు పంచాయతీ కార్యాలయంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శేఖర్ ఆధ్వర్యంలో మహిళలకు ప్రత్యేక సమావేశం నిర్వహించి వేడుకలు చేశారు.అలంపూరు కోర్టులో..అలంపూరు: స్థానిక కోర్టులో మహిళా దినో త్సవం సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్య క్షుడు సురేష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహిం చారు. న్యాయాధికారి మిథున్‌తేజ హాజరై, మహి ళా న్యాయవాదులు, ఉద్యోగులను సన్మానించారు. సమ సమాజ సేవా ట్రస్టు ఆధ్వర్యంలో హరిజ నవాడ పాఠశాలలో కోశాధికారి ఏమేలమ్మ అధ్యక్షతన మహిళా దినోత్సవం నిర్వహించారు.అయిజ: సమాజంలో సృష్టికి మూలం స్త్రీనే అని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మధుకుమార్ అన్నారు. అయిజలో మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు చీరలు అందించారు. ఆశా వర్కర్లు, పారిశుధ్య కార్మికులను సన్మా నించారు. సింగిల్ విండో కార్యాలయం వద్ద రిటై ర్డ్ ఎంఈవో మేరమ్మ ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి సంబరాలు చేశారు. అనంతరం అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.అయిజ టౌన్: సమాజంలో ఉన్న అన్ని రం గాల్లో మహిళలు రాణించాలని వివిధ పార్టీలు, ప్రజాసంఘాల నాయకులు కొనియాడారు. ఎస్సీ కాలనీలో వ్యవసాయ వృత్తిదారుల సంఘం ఆ ధ్వర్యంలో మహిళలు ర్యాలీ చేశారు.ఎర్రవల్లి: మండలంలోని సరస్వతీ పాఠశాల లో నిర్వహించిన వేడుకలకు డీఈవో అబ్దుల్ ఘని హాజరయ్యారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు.సమాజంలో మహిళలపై వివక్షను వీడి చదివించి ప్రయోజకులుగా తీర్చిదిద్దాలని సీఆర్‌పీఎఫ్ కార్యదర్శి హనిమిరెడ్డి అన్నారు. ప ట్టణంలోని మదర్స్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు.

